# నవ వెలుగు

ఎడిటర్ : యాల్ల మధు

తెలుగు జాతీయ దినపత్రిక





మావోయిస్టు పార్టీ మరోసారి భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టుల మృతికి నిరసనగా ఈ బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది. భారత్ బంద్‌కు మావోయిస్టులు పిలుపు..న్యూఢిల్లీ, నవంబర్ 21: మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతోపాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేశారు. పోలీసుల చర్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు లేఖలో పేర్కొన్నారు.ఛానల్ ఫాలో అవ్వండి నవంబర్ 18వ తేదీన ఉదయం ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించిన విషయం విధితమే. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. లేదంటే.. నిర్మూలనే పరిష్కారం అంటూ హెచ్చరించింది. కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండే ఛత్తీస్‌గఢ్‌లో.. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా మారిపోయింది. ఇప్పటికే వందలాది మంది ఎన్‌కౌంటర్లలో చనిపోవడం, మరికొందరు లొంగిపోవడంతో..

## ఉగాది నాటికి 5 లక్షల మందికి ఇంటి కీలు.. చంద్రబాబు మాస్టర్ ప్లాన్!



%ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పేదవాడికీ సొంత ఇల్లు అందే రోజు దగ్గర్లోనే ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గృహరహితులందరికీ ఇళ్లు కల్పించేందుకు భారీ ఎత్తున ప్రణాళిక సిద్ధమవుతోందని, ఇందులో భాగంగానే రాబోయే ఉగాది పండుగ నాటికి 5 లక్షల మంది లబ్దిదారుల చేతికి ఇంటి కీలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా లక్ష్యం కోసం టిడ్కో గృహ నిర్మాణ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్ల వ్యవధిలో మొత్తం 17 లక్షల కొత్త ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టమైన టైమ్‌లైన్ ఇచ్చారు. ఇప్పటికే జరుగుతున్న పనులను మరింత వేగవంతం చేయడంతోపాటు నాణ్యతపై రాజీ లేకుండా పర్యవేక్షణ ఉండాలని అధికార యంత్రాంగానికి ఆదేశించారు. ఈ పెద్ద ఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమం రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాల జీవితాలను మార్చివేయనుంది.అర్హత ఉన్న లబ్ధిదారులను ఒక్కరు కూడా వదలకుండా గుర్తించేందుకు



## దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం .. ఏపీలో వర్షాల హెచ్చరిక!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ తాజా అంచనా ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రంలో నవంబర్ 22వ తేదీ (శనివారం) నాటికి ఒక కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించింది. ఈ వ్యవస్థ ఏర్పడిన తర్వాత పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ బలపడే అవకాశం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. ఇది రాష్ట్ర తీరంలోని పలు జిల్లాలపై ప్రత్యక్ష-పరోక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది.

తాజా అంచనాల ప్రకారం, ఈ అల్పపీడనం నవంబర్ 24వ తేదీ (సోమవారం) నాటికి







జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల కు సన్నద్ధం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఇప్పటికే పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను మరోసారి సవరించేం దుకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. ఇందుకు గాను ఈ నెల 20 నుంచి 23 వరకు గ్రామాల్లో ఓటరు జాబితా సవరణ కోసం రెండు రోజుల క్రితం షెడ్యూల్ ప్రకటించింది. 23న తుది జాబితాను ప్రకటించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నందున గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది.

చింతలమానేపల్లి, నవంబరు 21 జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల కు సన్నద్ధం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఇప్పటికే పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను మరోసారి సవరించేం దుకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. ఇందుకు గాను ఈ నెల 20 నుంచి 23 వరకు గ్రామాల్లో ఓటరు జాబితా సవరణ కోసం రెండు రోజుల క్రితం షెడ్యూల్ ప్రకటించింది. 23న తుది జాబితాను ప్రకటించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నందున గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది. అధికారులు సైతం ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. దీంతో ఆశావహులు ప్రజల్లోకి వెళుతూ ప్రచారం ్రప్రారంభించారు. జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 2,874 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించను న్నారు.




ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది రాష్ట్ర ఎస్ఎస్‌సీ బోర్డు. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి.అమరావతి, నవంబరు21ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల ాడ్యూల్ (%ుూా ువత్ష్ర జశ్రీఖంం జుఇఖుఎ ావెష్టవఎబశ్రీవ%) విడుదల చేసింది రాష్ట్ర ఎస్ఎస్‌సీ బోర్డు. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ప్రకటించింది.

16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న మ్యాథ్స్, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘిక శాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న సెకెండ్ లాంగ్వేజ్

# భారత్ బంద్‌కు మావోయిస్టులు పిలుపు..

మావోయిస్టు పార్టీ మరోసారి భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టుల మృతికి నిరసనగా ఈ బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది. భారత్ బంద్‌కు మావోయిస్టులు పిలుపు..న్యూఢిల్లీ, నవంబర్ 21: మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతోపాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేశారు. పోలీసుల చర్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు లేఖలో పేర్కొన్నారు.ఛానల్ ఫాలో అవ్వండి నవంబర్ 18వ తేదీన ఉదయం ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించిన విషయం విధితమే. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. లేదంటే.. నిర్మూలనే పరిష్కారం అంటూ హెచ్చరించింది. కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండే ఛత్తీస్‌గఢ్‌లో.. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా మారిపోయింది. ఇప్పటికే వందలాది మంది ఎన్‌కౌంటర్లలో చనిపోవడం, మరికొందరు లొంగిపోవడంతో.. మావోల సంఖ్య భారీగా తగ్గిపోయింది. మిగిలిన మావోయిస్టులను సైతం ఏరివేసేందుకు భద్రతా బలగాలు భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ప్రతినబూనినట్లు వచ్చే ఏడాదిలోగా మావోయిస్టు పార్టీ పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతోంది.

# పల్లె పోరుకు సన్నద్ధం

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల కు సన్నద్ధం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) ఇప్పటికే పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను మరోసారి సవరించేం దుకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. ఇందుకు గాను ఈ నెల 20 నుంచి 23 వరకు గ్రామాల్లో ఓటరు జాబితా సవరణ కోసం రెండు రోజుల క్రితం షెడ్యూల్ ప్రకటించింది. 23న తుది జాబితాను ప్రకటించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నందున గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది.

చింతలమానేపల్లి, నవంబరు 21 జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల కు సన్నద్ధం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) ఇప్పటికే పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను మరోసారి సవరించేం దుకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. ఇందుకు గాను ఈ నెల 20 నుంచి 23 వరకు గ్రామాల్లో ఓటరు జాబితా సవరణ కోసం రెండు రోజుల క్రితం షెడ్యూల్ ప్రకటించింది. 23న తుది జాబితాను ప్రకటించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నందున గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది. అధికారులు సైతం ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. దీంతో ఆశావహులు ప్రజల్లోకి వెళుతూ ప్రచారం ్రరప్రారంభించారు. జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 2,874 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించను న్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3,53,895 ఉన్నారు. ఇందులో పురుషులు 1,76,606, మహిళలు 1,77,269, ఇతరులు 20 మంది ఉన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పాలకవర్గాలు లేకపోవడంతో సమస్యలు పేరుకు పోతున్నాయి. పారిశుధ్యం, వీధి దీపాలు, ఇతర సమస్యలు రాజ్య మేలుతున్నాయి. 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలు జరగ్గా అదే యేడాది ఫిబ్రవరి 2న పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టాయి. వీరి పదవీ కాలం 2024 ఫిబ్రవరి 1న ముగిసినప్పటికీ ఇప్పటి వరకు ఎన్నికలు జరగలేదు. దీంతో దాదాపు రెండేళ్లుగా ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. 2019 మేలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అదే యేడాది జూన్ 4వ తేదీన పరిషత్ పాలకవర్గాలు ఏర్పాటు అయ్యాయి. గత యేడాది జూన్‌తో పదవీ కాలం ముగియగా దాదాపుగా 17 నెలల నుంచి ఎన్నికలు జరగలేదు. దీంతో ఆయా గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం ఆగిపో యాయి. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు దక్కాలంటే పంచా యతీల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కాగా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు త్వరలోనే జరుగుతా యంటూ హడావుడి చేయడం, ఆపై మరుగున పడడం సాధారణమైంది. ఐదారు నెలలుగా నేడో, రేపో నోటిఫికేషన్ వస్తుందని ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నేతలతో సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఆయా నియోజక వర్గాలలోని మండలాల వారీగా సమావే శాలు, పర్యటనలు సైతం పూర్తి చేస్తున్నారు. అయితే కులగణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నికలు నిర్వహిస్తామని నోటిఫికేషన్ ఇచ్చినట్టే ఇచ్చి హైకోర్టు తీర్పుతో వాయిదా పడ్డ విషయం విధితమే. ఎన్నికలు వాయిదా పడడంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిం చేది తేలకపోవడంతో ఆశావహులు కూడా స్తబ్దం గా ఉండిపోయారు.

# విద్యార్థులకు అలర్ట్.. టెన్త్ ఎగ్జామ్స్ షెడ్యూల్ విడుదల

ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది రాష్ట్ర ఎస్‌ఎస్‌సీ బోర్డు. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి.అమరావతి, నవంబరు21ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల విడుదల చేసింది రాష్ట్ర ఎస్ఎస్‌సీ బోర్డు. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ప్రకటించింది.16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న మ్యాథ్స్, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘిక శాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు ఇవాళ(శుక్రవారం) ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు అధికారులు.

# ఏపీ సీఎస్ విజయానంద్ సర్వీసు పొడిగింపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సర్వీసును పొడిగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలాఖరుతో ముగియనున్న సీఎస్ కె. విజయానంద్ సర్వీసును మరో 3 నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.అమరావతి, నవంబరు21 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ (%జూ ఎఅయిఖుఖఅఖఅఎ%) సర్వీసును పొడిగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు) నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలాఖరుతో ముగియనున్న సీఎస్ కె. విజయానంద్ సర్వీసును మరో 3 నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.మూడు నెలల సర్వీసు పొడిగింపుతో వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సీఎస్‌గా కొనసాగనున్నారు విజయానంద్. మూడునెలల తర్వాత స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. 2026 మేతో ముగియనుంది సాయి ప్రసాద్ పదవీ కాలం. ఆ తర్వాత కూడా సీఎస్‌గా సాయి ప్రసాద్‌ను కొనసాగించనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు ఇరువురు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి సమాచారం అందినట్లు వార్తలు వస్తున్నాయి.

# ఉగాది నాటికి 5 లక్షల మందికి ఇంటి కీలు.. చంద్రబాబు మాస్టర్ ప్లాన్!

%ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పేదవాడికీ సొంత ఇల్లు అందే రోజు దగ్గర్లోనే ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గృహరహితులందరికీ ఇళ్లు కల్పించేందుకు భారీ ఎత్తున ప్రణాళిక సిద్ధమవుతోందని, ఇందులో భాగంగానే రాబోయే ఉగాది పండుగ నాటికి 5 లక్షల మంది లబ్ధిదారుల చేతికి ఇంటి కీలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా లక్ష్యం కోసం టిడ్కో, గృహ నిర్మాణ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్ల వ్యవధిలో మొత్తం 17 లక్షల కొత్త ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టమైన టైమ్‌లైన్ ఇచ్చారు. ఇప్పటికే జరుగుతున్న పనులను మరింత వేగవంతం చేయడంతోపాటు నాణ్యతపై రాజీ లేకుండా పర్యవేక్షణ ఉండాలని అధికార యంత్రాంగానికి ఆదేశించారు. ఈ పెద్ద ఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమం రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాల జీవితాలను మార్చివేయనుంది. అర్హత ఉన్న లబ్ధిదారులను ఒక్కరు కూడా వదలకుండా గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్త సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. గత ప్రభుత్వం హయాంలో ఆగిపోయిన పనులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరించే దిశగా కేంద్రంతో చర్చలు జరుపనున్నట్లు తెలిపారు. మొత్తం మీసం ఈ గృహ నిర్మాణ మహా యజ్ఞం ఏపీని "ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు" ఉన్న ఆదర్శ రాష్ట్రంగా తీర్చిద్దిడానికి చంద్రబాబు పెట్టిన బంగారు బాటగా అభివర్ణించవచ్చు. రాబోయే రోజుల్లో లక్షలాది మంది పేదల ముఖాల్లో చిరునవ్వు నిండనుంది!

# దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం.. ఏపీలో వర్షాల హెచ్చరిక!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ తాజా అంచనా ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రంలో నవంబర్ 22వ తేదీ (శనివారం) నాటికి ఒక కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించింది. ఈ వ్యవస్థ ఏర్పడిన తర్వాత పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ బలపడే అవకాశం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. ఇది రాష్ట్ర తీరంలోని పలు జిల్లాలపై ప్రత్యక్ష-పరోక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది.

తాజా అంచనాల ప్రకారం, ఈ అల్పపీడనం నవంబర్ 24వ తేదీ (సోమవారం) నాటికి వాయుగుండంగా మారవచ్చని %×వీణ,ాూాా-ణహీూ% సంయుక్త బులెటిన్‌లో పేర్కొన్నారు. ఆ తర్వాత మరో 48 గంటల్లో ఇది మరింత బలపడి అవకాశం ఉందని, దీని తీవ్రత ఎలా ఉంటుందనే దానిపై నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ వ్యవస్థ బంగాళాఖాతంలోకి ప్రవేశించిన తర్వాత దాని దిశ మరియు తీవ్రతపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఈ అల్పపీడన ప్రభావంతో శనివారం నుంచి రాష్ట్రంలోని రాయలసీమ, దక్షిణ తీరు జిల్లాల్లో వాతావరణం మారనుంది. ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని %ాూాణహీూ% హెచ్చరించింది. కొన్ని చోట్ల గుడుగుడు ఆవర్శాలు కూడా పడే అవకాశం తోసిపుచ్చలేమని అధికారులు తెలిపారు.

రైతులు, మత్స్యకారులు, సామాన్య ప్రజలు ఈ ముందస్తు హెచ్చరికలను గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వాతావరణ శాఖ నుంచి వచ్చే తాజా అప్‌డేట్‌లను నిశితంగా అందుకోవాలని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని సలహా ఇస్తున్నారు. మరిన్ని వివరాల కోసం %ాూాణహీూ, ×వీణ% అధికారిక వెబ్‌సైట్‌లను సందర్శించాలని కోరారు.

# రైల్వే ప్రయాణికులకు షాకింగ్ అప్‌డేట్!

ఏపీలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతి మరియు మహారాష్ట్రలోని షిర్డీ మధ్య ప్రయాణించే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే మరో శుభవార్త ప్రకటించింది.పండుగలు, కొత్త సంవత్సర సీజన్ సందర్భంగా ఈ రెండు పుణ్యక్షేత్రాల మధ్య ఇప్పటికే ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ఈ రైల్స్‌కు అదనంగా రద్దీ ఎక్కువగా ఉండటం గమనిస్తూ, దక్షిణ మధ్య రైల్వే మరికొంతకాలం వాటిని పొడిగించే నిర్ణయం తీసుకుంది. దీంతో కొత్త ఏడాది వేళ భక్తులకు రద్దీ సమస్య నుంచి కాస్త ఉపశమనం లభించనుంది.తిరుపతి నుంచి షిర్డీ సాయినగర్‌కు ప్రతీ ఆదివారం నడుపుతున్న ప్రత్యేక రైలు నంబర్ 07637 ను నవంబర్ 30 నుంచి డిసెంబర్ 28 వరకు పొడిగిస్తామని రైల్వే ప్రకటనలో తెలిపింది. దీంతో ఐదు అదనపు ప్రత్యేక రైళ్లు భక్తులకు అందుబాటులోకి వస్తాయి.అలాగే, సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతికి ప్రతీ సోమవారం నడుపుతున్న ప్రత్యేక రైలు నంబర్ 07638 ను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 29 వరకు పొడిగించడం నిర్ణయించబడింది. దీని ద్వారా మరో ఐదు ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక రైళ్లు ఇప్పటికే అమల్లో ఉన్న ఛార్జీలతో పాటు ఆన్‌లైన్ అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చును.తదుపరి, చర్లపల్లి-తిరుపతి మధ్య ప్రతీ బుధవారం, గురువారం నడుపుతున్న ప్రత్యేక రైళ్లకు దిగువమెట్టలో అదనపు హాల్ట్ ఏర్పాటు చేయబడింది. దాంతో, చర్లపల్లి నుంచి తిరుపతికి బుధవారం నడుపుతున్న ప్రత్యేక రైలు దిగువమెట్టలో తెల్లవారు జామున 4:30కు ఆగనుంది. తిరుపతి నుంచి చర్లపల్లికి గురువారం నడుపుతున్న రైలు అదే ???????లో రాత్రి 11:30కి ఆగనుంది. అదనంగా, చర్లపల్లి నుంచి కొల్లంకు సోమవారం నడుపుతున్న ప్రత్యేక రైలుకు కావలిలో రాత్రి 9:13కి, కొల్లంకు నుంచి చర్లపల్లికి వచ్చే బుధవారం ప్రత్యేక రైలుకు కావలిలో అర్ధరాత్రి 12:33కి అదనపు హాల్ట్ ఇవ్వబడింది.



# చంద్రబాబు మంత్రిత్వం గూగుల్ డేటా సెంటర్ కోసం ముందడుగు!

%ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ప్రభుత్వం శరవేగంగా ప్రణాళికలు అమలు చేస్తోంది. విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలోని అనంతపురం మండలం తుర్లవాడలో భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయబడింది. ఈ డేటా సెంటర్ కోసం మొత్తం 308.657 ఎకరాల భూమిని కేటాయించనున్న ప్రభుత్వం, భూములను ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ పేరులో సేకరించి గూగుల్‌కు కేటాయించనుంది. భూసేకరణలో 204 ఎకరాల వరకు డీ పట్టా, శివాయ్ జమేదార్, అలాగే రికార్డుల్లో రికార్డు కాని శివాయ్ జమేదార్ భూములు ఉన్నాయి. ప్రారంభంలో డీ పట్టా భూములకు ఎకరానికి 17 లక్షల రూపాయలు, రికార్డులో రాకపోయిన శివాయ్ జమేదార్ భూములకు 8.5 లక్షల రూపాయల రిజిస్ట్రేషన్ విలువ నిర్ణయించబడింది. అయితే రైతులు ఈ ధర తగినది కాదని అభ్యర్థించారు. రైతుల డిమాండ్ మేరకు డీ పట్టా భూములకు ఎకరానికి 20 లక్షల రూపాయలు, శివాయ్ జమేదార్ భూములకు 10 లక్షల రూపాయలు కొత్త ధరలు నిర్ణయించబడ్డాయి. అలాగే, రైతులు తమ భూమి కోసం 20 సెంట్ల భూమిని తుర్లవాడ సమీపంలో ఇవ్వాలని, మిగతా పరిహారం నగదు రూపంలో పొందాలని కోరారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌కు అంగీకారం తెలిపిన తర్వాత, రైతులు గూగుల్ డేటా సెంటర్ కోసం భూములు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. ఇప్పటివరకు 60 శాతం పైగా రైతులు అంగీకార పత్రాలను సమర్పించారు. భూమి ఇచ్చిన రైతులకు ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు మరియు అధికారులు రిజిస్ట్రేషన్ విధానం, అందే ప్రయోజనాలను వివరించారు. భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన రిజిస్ట్రేషన్ ధరకు రెండింతలు చెల్లిస్తారు. రికార్డులో రాకపోయిన శివాయ్ జమేదార్ భూములకు కూడా నిర్ణయించిన ధర ప్రకారం పరిహారం అందుతుంది. అదనంగా, భూమి ఇచ్చిన రైతులకు మూడు సెంట్ల స్థలంలో ఇళ్ల నిర్మాణం, ఫలితంగా కోల్పోయిన కుటుంబాలకు వాణిజ్య సముదాయం నిర్మించేందుకు సౌకర్యం కల్పించబడుతుంది. ఈ సౌకర్యానికి ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఆమోదం అందించారు. రైతులు 3 సెంట్ల బదులుగా 5 సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని కోరుతున్నప్పటికీ, ఏపీ ప్రభుత్వం గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో కృతనిశ్చయంతో కొనసాగుతూ భూసేకరణను సులభతరం చేస్తోంది. తద్వారా రైతులు సంతోషంగా తమ భూములను కేటాయిస్తున్నారని అధికారులు తెలిపారు.



# ఎన్‌కౌంటర్‌పై సంచలనం: మారేడుమిల్లి ఘటనపై కేంద్ర కమిటీ కఠిన వ్యాఖ్యలు

సుమ 5 తెలుగు దినపత్రిక: 21-11-2025
మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ ఘటనపై సీపీఐ (మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ ఒక వివాదాస్పద ప్రకటనను విడుదల చేసింది. ఈ ప్రకటనలో ఆ ఘటన అసలు ఎన్‌కౌంటర్ కాదని, పూర్తిగా నకిలీగా సృష్టించిన సంఘటన అని ఆరోపిస్తూ, పోలీసులపై తీవ్ర విమర్శలు వేశారు.తమ నేతలను నిరాయుధ స్థితిలో పోలీసులు అదుపులోకి తీసుకుని హత్య చేశారని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఇప్పటికీ అధికారిక స్పందన వెలువడలేదు. కేంద్ర కమిటీ తరఫున 'అభయ్' విడుదల చేసిన ప్రకటన ప్రకారం, కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా, ఆయన సహచరి రాజే, మరికొందరు సహచరులతో కలిసి వైద్య చికిత్స కోసం విజయవాడకు వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలోనే, కొందరి ద్రోహం వల్ల వారి సమాచారం పోలీసులకు చేరిందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమాచారంతో నవంబర్ 15న కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (%ూ×దీ%) అధికారులు హిడ్మా, రాజేలను అదుపులోకి తీసుకున్నారని లేఖలో ఆరోపించారు. అదుపులోకి తీసుకున్న తర్వాత లొంగిపోవాలని ఒత్తిడి చేయగా, హిడ్మా%-%రాజే దీనిని నిరాకరించారని, అనంతరం వారిని హింసాత్మకంగా చంపి ఈ మరణాలను మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారని మావోయిస్టుల ఆరోపణ. ఇదే విధంగా రంపచోడవరంలో %ూాదీ% రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన శంకర్‌ను కూడా హత్య చేసి, దానిని



ఎన్‌కౌంటర్‌గా చూపించారని పేర్కొన్నారు. ఇవన్నీ మావోయిస్టుల వాదనలు మాత్రమేటీ స్వతంత్రంగా ధృవీకరించబడినవి కావు.కేంద్ర కమిటీ ప్రకటనలో ఈ సంఘటనలను తీవ్రంగా ఖండిస్తూ నవంబర్ 23న దేశవ్యాప్తంగా నిరసన దినం పాటించాలని పిలుపునిచ్చింది. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ%-%ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వం పోలీసులు ఎన్‌కౌంటర్ల పేరుతో హత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనల్లో హిడ్మా, రాజే, శంకర్‌తో పాటు మరికొందరు మరణించారని, వారికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. వారి త్యాగంతో ప్రేరణ పొందుతూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. మొత్తం ప్రెస్ నోట్‌ను పరిశీలిస్తే, మారేడుమిల్లి ఘటనపై పోలీసుల కథనానికి పూర్తిగా భిన్నమైన దృక్పథాన్ని మావోయిస్టు పార్టీ వెల్లడించినట్లు స్పష్టమవుతుంది. రెండువైపులా వచ్చిన వివరాలు పరస్పర విరుద్ధంగా ఉండటంతో, నిజాంశాలు వెలుగులోకి రావాలంటే స్వతంత్ర విచారణ అవసరమని పలువురు విశ్లేషకుల అభిప్రాయం.

# హీరా గ్రూప్ ఎండీకి షాక్
# రూ.19 కోట్ల విలువైన స్థిరాస్తి వేలం



## అధిక వడ్డీ ఆశజూపి రూ.5,900 కోట్లు వసూలు చేసిన హీరా గ్రూప్
## దేశవ్యాప్తంగా 52కు పైగా కేసులు నమోదు
## ఆస్తులు వేలం వేసి బాధితులకు అందజేయనున్న ఈడీ

సుమ 5 తెలుగు దినపత్రిక: 21-11-2025 హీరా గ్రూప్ ఎండీ నౌహీరా షేక్?కు సంబంధించిన రూ.19.64 కోట్ల విలువైన స్థిరాస్తిని ఈడీ వేలం వేసింది. హీరా గోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియను కూడా ప్రారంభించినట్లు ఈడీ ప్రకటించింది. అటాచ్ చేసిన ఆస్తులను విక్రయానికి పెడుతున్నట్లు తెలిపింది. అధిక వడ్డీ ఆశ చూపి దేశవ్యాప్తంగా రూ. 5,900 కోట్లతో హీరా గ్రూప్ బోర్డు తిప్పేసింది. దేశవ్యాప్తంగా 52కు పైగా కేసులు నమోదయ్యాయి. 36 శాతం వడ్డీ ఆశ జూపి హీరా గ్రూప్ గతంలో పెట్టుబడిదారుల నుంచి వేల కోట్ల రూపాయలను సమీకరించింది. కానీ అసలు, వడ్డీ ఇవ్వకుండా బాధితులను మోసం చేసింది. ఈ క్రమంలో హీరా గ్రూప్‌నకు చెందిన రూ.428 కోట్ల విలువ చేసే ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఇప్పటి వరకు రూ. 93.63 కోట్ల విలువైన ఆస్తులను వేలం వేసింది. ఈ వేలం ద్వారా సమీకరించిన మొత్తాన్ని బాధితులకు అందజేయనుంది.

# విశ్వ సుందరిగా మెక్సికో బ్యూటీ ఫాతిమా బాష్

సుమ 5 తెలుగు దినపత్రిక: 21-11-2025
అందం, తెలివితేటలు, ఆత్మవిశ్వాసానికి నిదర్శనమైన మిస్ యూనివర్స్ 2025 కిరీటాన్ని ఈ ఏడాది.. మెక్సికో భామ ఫాతిమా బాష్ సొంతం చేసుకుంది. థాయ్‌లాండ్ వేదికగా అంగరంగ వైభవంగా జరిగిన ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో.. ఫాతిమా దాదాపు 120 మందికి పైగా ప్రపంచ దేశాల సుందరీమణులను వెనక్కి నెట్టి విజేతగా నిలిచింది. అయితే గతేడాది మిస్ యూనివర్స్‌గా నిలిచిన డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్.. నూతన విశ్వసుందరి ఫాతిమాకు కిరీటాన్ని అలంకరించారు. పోటీల్లో పాల్గొన్న తొలి ప్రయత్నంలోనే ఫాతిమా విజేతగా నిలవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.
ఈ పోటీల్లో ఫాతిమా బాష్ విజేతగా నిలవగా.. తొలి రన్నరప్‌గా థాయ్‌లాండ్‌కు చెందిన ప్రవీనర్ సింగ్ నిలిచింది. రెండో రన్నరప్‌గా వెనెజువెలాకు చెందిన స్టిఫానీ అబాసలీ స్థానం దక్కించుకుంది. అయితే విజేతగా నిలిచిన 25 ఏళ్ల ఫాతిమా బాష్.. మెక్సికోలోని శాంటియాగో డి తెపా ప్రాంతానికి చెందినవారు. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు పూర్తి చేసిన ఆమె.. తొలిసారి మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొన్నారు. విజయం అనంతరం ఫాతిమా తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. తాను స్కూల్‌లో చదువుతున్నప్పుడు డిస్లెక్సియా, హైపర్‌యాక్టివిటీ



డిజార్డర్ వంటి సమస్యలతో బాధపడినట్లు తెలిపారు.
మిస్ యూనివర్స్ 2025 పోటీల్లో భారత్‌కు ఈ ఏడాది తీవ్ర నిరాశ ఎదురైంది. రాజస్థాన్‌కు చెందిన మణికా విశ్వకర్మ భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించారు. జైపుర్‌లో ఆగస్టులో జరిగిన మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని సొంతం చేసుకున్న మణిక.. అంతర్జాతీయ వేదికపై ఎంతో ఉత్సాహంగా పోటీ పడ్డారు. మొదట స్విమ్‌సూట్ రౌండ్‌తో సహా వివిధ విభాగాలలో ఆకట్టుకున్న మణిక.. టాప్ 30 వరకు చేరుకోగలిగింది. అయితే కీలకమైన టాప్ 12లో స్థానం సంపాదించడంలో విఫలం అయింది. న్యాయ నిర్ణేతలను ఆకట్టుకోవడంలో విఫలం కావడంతో ఈ ఏడాది భారత్‌కు అందాల కిరీటం చేజారింది. ఈ ఏడాది పోటీలకు సంబంధించిన మరో విశేషం ఏమిటంటే.. భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ న్యాయనిర్ణేఒకరిగా వ్యవహరించడం. సైనా నెహ్వాల్ వంటి అంతర్జాతీయ క్రీడా ప్రముఖురాలు న్యాయనిర్ణేతగా ఉండటం ఈ పోటీలకు అదనపు ఆకర్షణగా నిలిచింది.

# విద్యార్థి, యువజన నేతలతో భేటీ
# కీలక హామీలు ఇచ్చిన మంత్రి లోకేశ్

**ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు దశలవారీగా చెల్లిస్తామని హామీ**
**వర్సిటీల్లో ఖాళీగా ఉన్న 4,300 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు**
**విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలకు అనుమతి లేదు**
**వచ్చే ఏడాది సెట్ షెడ్యూళ్లను ఈ ఏడాదే ప్రకటిస్తామన్న మంత్రి**
**విద్యార్థుల సమస్యలపై చర్చించిన యువజన, విద్యార్థి సంఘాల జేఏసీ**

సుమ 5 తెలుగు దినపత్రిక: 21-11-2025 రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టి సారించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించడంతో పాటు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేస్తామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసంలో విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు తమ సమస్యలతో కూడిన 11 అంశాల వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.
గత ప్రభుత్వం సుమారు రూ.4,200 కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను పెండింగ్‌లో పెట్టిందని లోకేశ్ తెలిపారు. ఆర్థిక వెసులుబాటును బట్టి ఈ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు. అయితే, విద్యాసంస్థల పనివేళలు ముగిశాక, రాజకీయేతర సమస్యలపై చర్చించుకోవడానికి విద్యార్థి సంఘాలకు ప్రత్యేక వేదిక కల్పిస్తామని అన్నారు.
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో సుమారు 4,300 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, న్యాయపరమైన చిక్కులను అధిగమించి వీలైనంత త్వరగా వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని లోకేశ్ వెల్లడించారు. వచ్చే ఏడాదికి సంబంధించిన కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ల షెడ్యూల్‌ను ఈ ఏడాదే విడుదల చేసి, పక్కాగా అమలు చేస్తామని తెలిపారు. విద్యార్థుల బస్ పాస్‌ల జారీ ప్రక్రియను సులభతరం చేసేందుకు అపార్ ఐడీతో అనుసంధానం చేస్తామని చెప్పారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ ప్రచార కార్యక్రమాలకు ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నార
జేఏసీ నాయకుల డిమాండ్లు ఇవే...!మంత్రి దృష్టికి విద్యార్థి సంఘాల జేఏసీ పలు కీలక డిమాండ్లను తీసుకెళ్లింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే జీవో నెం.77ను, పీపీపీ పద్ధతిలో ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటుకు సంబంధించిన జీవో నెం.107, 108లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.
డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్లను రద్దు చేసి, పాత ఆఫ్ లైన్ విధానాన్ని కొనసాగించాలని, మూసివేసిన 2,000 ప్రభుత్వ పాఠశాలలను తిరిగి తెరవాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని, ఖాళీగా ఉన్న వార్డెన్, ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.
గత ప్రభుత్వం విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యుల తీరుపై ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**సదరం పరీక్షల్లో నిర్లక్ష్యం వహించడంపై ఫైర్**
**మానసిక వైకల్య పరీక్షలే చేసి శారీరక వైకల్యాన్ని విస్మరించడంపై అసహనం**
**యువతి వద్దకే నిపుణులను పంపి పరీక్షించాలని ఆరోగ్యశాఖకు ఆదేశం**

ప్రభుత్వ సర్వీసులో చేరిన తర్వాత వైద్యుల్లో నిర్లిప్తత ఆవహిస్తోందని, అర్థంలేని నిబంధనలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. రోగులకు సేవ చేయడానికే ఉన్నారనే విషయాన్ని వారు మరచిపోతున్నారని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఓ వికలాంగురాలికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు.
వివరాల్లోకి వెళ్తే.. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం రాయపూడికి చెందిన 90 ఏళ్ల వృద్ధురాలు శేషగిరమ్మ, మానసిక వైకల్యంతో బాధపడుతున్న ఆమె మనవరాలు శ్యామల.. తమ 5 సెంట్ల భూమిని పొరపాటున సీఆర్‌డీఏకు ఇచ్చామని, దానిని తిరిగి ఇప్పించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగా శ్యామలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు వైకల్య శాతాన్ని నిర్ధారించాలని గతంలో కోర్టు ఆదేశించింది.
దీంతో అధికారులు శ్యామలకు 'సదరం' పరీక్షలు నిర్వహించారు. ఈ నివేదికపై శుక్రవారం జరిగిన విచారణలో సదరం నోడల్ అధికారి డాక్టర్ సురేశ్




కోర్టుకు హాజరయ్యారు. శ్యామలకు 95 శాతం మానసిక వైకల్యం ఉన్నట్లు తేలిందని, అయితే శారీరక వైకల్యంపై తమ వద్ద వివరాలు లేవని తెలిపారు. దీనిపై న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేవలం మానసిక వైకల్య పరీక్షలు చేసి, శారీరక వైకల్యాన్ని విస్మరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మనిషిని చూస్తేనే శారీరక స్థితిని అంచనా వేయవచ్చని, బహుళ వైకల్యం ఉన్న ఆమెను పరీక్షించాలని తాము చెప్పాల్సి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.
వెంటనే నిపుణులైన వైద్య సిబ్బందిని శ్యామల వద్దకే పంపి, ఆమె శారీరక వైకల్యం ఎంత శాతం ఉందో తేల్చాలని వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం విచారణను డిసెంబరు 1కి వాయిదా వేశారు. మరోవైపు, సీఆర్‌డీఏ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్లకు ప్రత్యామ్నాయంగా 5 సెంట్ల స్థలం లేదా రూ.12 లక్షల పరిహారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు

# మరో బాలీవుడ్ చిత్రంలోనూ సాయి పల్లవి!



ఒకప్పుడు సినిమాల నుండి సైలెంట్ అయిన సాయి పల్లవి ఇప్పుడు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. 'తండేల్' విజయం తర్వాత పూర్తి జోష్‌తో బాలీవుడ్ లో మరో సినిమాకు సిద్ధమవుతున్నారు. పౌరాణిక చిత్రం 'రామాయణం'లో సీత పాత్రను పోషిస్తుండగా, అమిర్ తనయుడు జునైద్ హీరోగా తెరకెక్కుతున్న మరో చిత్రంలోనూ ఆమె నటిస్తున్నారు. ఈ రెండు బాలీవుడ్ చిత్రాలతో సాయి పల్లవి పేరు అక్కడి సినీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఆమె దక్షిణాది, ఉత్తరాది సినీ పరిశ్రమల్లో సత్తా చాటుతున్నారు.

# 'రాజు వెడ్స్ రాంబాయి' ఎలా ఉందో చూద్దాం రండి




యదార్థ కథ ఆధారంగా రూపొందిన చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. ఇప్పటి వరకు తెలుగు తెరపై రానటువంటి ఓ సరికొత్త ప్రేమకథగా ఈ చిత్రం ఉండబోతుందని విడుదలకు ముందు నుంచే మేకర్స్ ప్రకటించడం.. ఈ చిత్రం నచ్చకపోతే నేను డ్రాయర్ మీద అమీర్‌పేట్ చౌరస్తాలో ఉరుకుతా అని దర్శకుడు బహిరంగంగా సవాల్ విసరడంతో ఈ చిత్రంపై, ఈ సినిమా ఫలితంపై అందరిలోనూ ఆసక్తి కలిగింది. ఇక ఈ వాస్తవ ప్రేమకథ ప్రేక్షకులను అలరించిందా? ఈ సినిమా సమీక్షలో తెలుసుకుందాం. కథ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో... ఓ పల్లెటూరులో జరిగే కథ ఇది. ఆ ఊర్లో తండ్రి వారసత్వంగా ఫంక్షన్‌లకు బ్యాండ్ కొట్టుకుంటూ, ఫ్రెండ్స్‌తో సరదాగా తిరుగుతుంటాడు రాజు. (అఖిల్ రాజ్) అదే ఊరికి చెందిన రాంబాయిని (తేజస్వి‌ని) ప్రేమిస్తుంటాడు. ప్రారంభంలో రాజు ప్రేమను తిరస్కరించినా, తరువాత అతను తనను ఎంతగా ప్రేమిస్తున్నాడో తెలుసుకున్న తరువాత రాంబాయి కూడా రాజుని ప్రేమిస్తుంది. అయితే రాంబాయి తండ్రి వెంకన్న మాత్రం తన కూతురును ఓ గవర్నమెంట్ ఉద్యోగికి ఇచ్చి పెళ్లి చేయాలనుకుంటాడు. ఎట్టి పరిస్థితుల్లోనైనా రాంబాయికి ప్రభుత్వ ఉద్యోగిని మాత్రమే చేయాలనే సంకల్పంతో ఉంటాడు వెంకన్న. అయితే రాజు, రాంబాయి పెళ్లి కోసం శారీరకంగా కలుసుకుంటారు. తనను, రాజు గర్భవతిని చేస్తే తండ్రి తప్పకుండా తమ పెళ్లి చేస్తాడని అనుకుంటారు ఈ ప్రేమికులు. అయితే ఈ నేపథ్యంలో రాజు, రాంబాయిల ప్రేమకథ ఎలాంటి మలుపు తీసుకుంది? రాజు, రాంబాయిలు పెళ్లి చేసుకోకుండా వెంకన్న ఎంతటి దుర్మారపు ఆలోచన చేశాడు?

# పవన్ కళ్యాణ్ కొత్త సినిమాకు 'అర్జున' టైటిల్!

పవన్ కళ్యాణ్ భవిష్యత్ ప్రాజెక్టులపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆయన 4 సినిమాలు ఒప్పుకున్నారు, వాటిలో దిల్ రాజు బ్యానర్ లో 'అర్జున' అనే టైటిల్ తో ఒక సినిమా రాబోతోందని సమాచారం. ఈ టైటిల్ ను దిల్ రాజు ఫిలిం ఛాంబర్ లో రిజిస్టర్ చేయించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీంతో మహేష్ బాబు నటించిన 'అర్జున్' సినిమాను సినీ ప్రేక్షకులు గుర్తు చేసుకుంటున్నారు. ఈ కొత్త చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించే అవకాశాలున్నాయని సమాచారం



# నా స్టైల్ నాదే, కాంతారా తీయను: ఉపేంద్ర

వర్సటైల్ యాక్టర్ ఉపేంద్ర, కన్నడ పరిశ్రమలో వస్తున్న సినిమాలపై స్పందించారు. 'సన్నాఫ్ సత్యమూర్తి' తర్వాత 'ఆంధ్రా కింగ్ తాలూకా'తో తెలుగు ప్రేక్షకులను అలరించడానికి వస్తున్న ఆయన, 'కాంతారా' వంటి సినిమాలను తాను తీయబోనని, తనదైన శైలిలో సినిమాలు చేస్తానని స్పష్టం చేశారు. మామిడి పండు మామిడి పండులానే ఉంటుందని, తాను కూడా ఎవరినీ అనుకరించనని, తనదైన ప్రత్యేకతను కొనసాగిస్తానని తెలిపారు.



# బాల్యంలో కష్టాలు, అవమానాలు: ఏ.ఆర్. రెహమాన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ తన బాల్యంలో ఎదుర్కొన్న కష్టాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నారు. 9 సం. వయసులో తండ్రి మరణం, ఆ తర్వాత తల్లి ఒంటరిగా కష్టపడి పెంచిన తీరును వివరించారు. కుటుంబ సభ్యుల నుంచి ఎదురైన అవమానాలు, పేదరికం, తండ్రి నిరంతర శ్రమ వల్ల గుండెపోటుతో మరణించినట్లు గుర్తు చేసుకున్నారు. కోలుకోవడానికి చాలా ఏళ్లు పట్టిందని రెహమాన్ తెలిపారు. ప్రస్తుతం ఆయన 'తేరే ఇష్క్ మే', 'పెద్ది', 'రామాయణ: పార్ట్ 1', 'జీనీ' వంటి చిత్రాలకు సంగీతం అందిస్తున్నారు.



# అనుపమ పరమేశ్వరన్ - ధ్రువ్ విక్రమ్ ప్రేమాయణం!



నటి అనుపమ పరమేశ్వరన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ విక్రమ్ మధ్య ప్రేమ పెరుగుతోందని కోలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. 'బైసన్' షూటింగ్ సమయంలో స్నేహం ప్రేమగా మారిందని చెప్పుకుంటున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన వారి లిప్‌లాక్ ఫోటో ఈ వార్తలకు మరింత బలన్నిస్తున్నాయి. అనుపమ, ధ్రువ్ ఎవరూ దీనిపై స్పందించలేదు.